వాయిస్ టుడే Special
www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com
జనగాత్రం - మననేత్రం
Follow
బుధవారం, అక్టోబరు 22, 2025
HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD



# "మున్నూరు కాపులకు, బీసీలకు తీవ్రమైన అన్యాయం కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాల్సిన సమయం వచ్చింది"

## మున్నూరు కాపులకు ఎంపీ వద్దిరాజు రవిచంద్ర పిలుపు..

హైదరాబాద్, జూబ్లీహిల్స్, అక్టోబర్ 21: రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను, ముఖ్యంగా మున్నూరుకాపులను పూర్తిగా విస్మరిస్తోందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం సీతానగర్‌లో జరిగిన మున్నూరుకాపు ప్రముఖుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ పాలనలో మున్నూరుకాపులు, యాదవులు, కుర్మీలు, లంబాడ్లు, ముస్లింలకు మంత్రి వర్గంలో ఒక్కరికి కూడా అవకాశం ఇవ్వకపోవడం చాలా విచారకరమని అన్నారు.

### "కాంగ్రెస్ ద్రోహం – బీఆర్ఎస్ కాలంలో గౌరవం"

"గత ఎన్నికల్లో కాంగ్రెస్ కేవలం ముగ్గురు మున్నూరుకాపులకు మాత్రమే టిక్కెట్లు ఇచ్చింది. అందులో ఒక్క ఆది శ్రీనివాస్ మాత్రమే గెలిచారు. ఇది ఆ పార్టీ నిజమైన బీసీ వ్యతిరేక ధోరణికి నిదర్శనం," అని రవిచంద్ర విమర్శించారు. మున్నూరు కాపులకు కాంగ్రెస్‌లో సరైన ప్రాధాన్యం లేదని అన్నారు. అయితే, కేసీఆర్ పాలనలో మున్నూరుకాపులు మరియు బీసీలకు గౌరవం లభించిందని గుర్తు చేశారు.

"కేసీఆర్ కేకే, డీఎస్‌ను రాజ్యసభకు పంపారు. బండా ప్రకాష్, బడుగుల లింగయ్య యాదవ్ లను కూడా గౌరవించారు. మధుసూదనాచారిని అసెంబ్లీ స్పీకర్‌గా, స్వామి గౌడ్‌ను కౌన్సిల్ ఛైర్మన్‌గా నియమించారు. జోగు రామన్న, కమలాకర్ లను కేబినెట్‌లోకి తీసుకున్నారు. బొంతు రాంమోహన్, విజయలక్ష్మీలను మేయర్లుగా నియమించారు," అని కార్పొరేషన్,ఎంమ్మెల్సీ పదవుల లో ప్రాధాన్యం వివరించారు.

### బీసీ అభివృద్ధికి బీఆర్ఎస్ కృషి

బీసీల విద్యాభివృద్ధి కోసం మహాత్మా జ్యోతిరావు పూలే గురుకులాలుగా 300 పాఠశాలలు స్థాపించారని, విదేశీ విద్య కోసం బీసీ విద్యార్థులకు రూ. 20 లక్షల ఫైనాన్షియల్ అసిస్టెన్స్ అందించినట్లు ఎంపీ వివరించారు.

"కేసీఆర్ ప్రభుత్వం బీసీ పిల్లలకు ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాల దిశగా అద్భుత కార్యక్రమాలు చేపట్టింది. కానీ ఇప్పుడు రేవంత్ రెడ్డి మాటలతో మభ్యపెడుతున్నారు," అని మండిపడ్డారు.

### "రేవంత్ రెడ్డి మోసం చేసారు"

"42 శాతం రిజర్వేషన్లు ఇస్తానని హామీ ఇచ్చి బీసీల ఓట్లు దండుకున్న రేవంత్ రెడ్డి, ఇప్పుడు మాట మానేసారు. కులగణనలో 30 లక్షల బీసీలను లెక్కల నుండి తొలగించారు. ఇందులో సగం మన మున్నూరుకాపులే!" అని రవిచంద్ర తీవ్రంగా విమర్శించారు.

### "బీసీ ఐక్యతతో కాంగ్రెస్‌కి బుద్ధి చెబుదాం"

ఈ ఎన్నికల్లో మున్నూరుకాపులు మరింత సంఘటితమై, బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. "మనం ఏకతాటిపైకి వస్తే కాంగ్రెస్‌కి బుద్ధి చెప్పాగలం. బీసీ గౌరవం తిరిగి తెచ్చేది బీఆర్ఎస్ మాత్రమే," అని ఆయన అన్నారు.

ఈ సమావేశంలో మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ డా. దాసోజు శ్రవణ్ కుమార్, నేతలు కార్తీక్ రెడ్డి, ముఠా జయసింహ, మున్నూరుకాపు ప్రముఖులు వాసాల వెంకటేష్, ఆర్వీ మహేందర్, తోట వేణుగోపాల్ రావు, మహేష్, అరుణ్, చంద్రయ్య, ప్రవీణ్, వినోద్, రమేష్, రమణారావు, మదన్ తదితరులు పాల్గొన్నారు. సమావేశం ముగింపులో ఎంపీ రవిచంద్రను మున్నూరుకాపు ప్రముఖులు శాలువాతో సత్కరించారు.







